ప్రజాశక్తి
గురువారం 20 జులై 2023



జిల్లా సమగ్రాభివృద్ధి కోసం

26 నుంచి మహా పాదయాత్ర

- అన్ని వర్గాలూ సంపూర్ణ మద్దతు తెలపాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఈ నెల 26 నుండి 31 వరకూ సిపిఎం ఆధ్వర్యంలో మహా పాదయాత్ర చేపట్టనుందని, జిల్లాలోని మేధావులు, ఉద్యోగులు, కార్మికులు, యువత, మహిళలు, దళితులు, మైనార్టీలు, చేతివృత్తిదారులు అందరూ సంపూర్ణ మద్దతు తెలియజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ కోరారు. మహా పాదయాత్ర పోస్టర్లను బుధవారం కర్నూలు సుందరయ్య భవన్‌లో విడుదల చేశారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గౌస్ దేశాయ్ మాట్లాడుతూ 26న ఉదయం 9 గంటలకు ఆదోని పట్టణంలోని పాత బస్టాండ్‌లో బహిరంగ సభతో పాదయాత్ర ప్రారంభమవుతుందని, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ.గఫూర్ హాజరవుతున్నారని తెలిపారు. 31న నిర్వహించే మహా ధర్నాకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతున్నారన్నారు. జిల్లా నుండి రాజకీయంగా అత్యున్నత పదవులు ప్రధాన మంత్రి, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో పదవులు అలంకరించినప్పటికీ పాలకుల స్వార్థ బుద్ధితో కర్నూలు జిల్లా వెనుకబాటుకు గురైందని, రాష్ట్ర విభజన, జిల్లా విభజన అనంతరం ఎలాంటి ఆదాయ వనరులులేక సాగునీరు, తాగునీరు, పారిశ్రామికంగా, విద్యా, వైద్య, పరంగా వెనకబడిపోయిందని ఆయన విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేయలని, పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని, వలసలు ఆపాలని, జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ.పదివేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణం కోసం రూ.8 వేల కోట్లు కేటాయించి వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ కుడి కాలువ, నగరడోన పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. యువతకు ఉపాధి కల్పించే దిశగా ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్, రైల్వే వ్యాగన్ వర్క్ షాపు నిర్మాణం పూర్తి చేయాలన్నారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిని నిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని, అందుకు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగా అభివృద్ధి కోసం యూనివర్సిటీలకు నిధులు ఇవ్వాలని, కోర్సులు ఏర్పాటు చేయాలని, పంటల నిల్వ కోసం శీతల గిడ్డంగులు ఏర్పాటు చేసి, గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న గౌస్‌దేశాయ్

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.రామకృష్ణ, కెవి.నారాయణ మాట్లాడుతూ నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్న పాలకులకు గాని అధికారులకు గాని చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. నకిలీ విత్తనాలు ఉత్పత్తి చేసే కంపెనీలపై ఎందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, ప్రజలు వలసలు పోకుండా వ్యవసాయ కూలీలకు రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకు రూ.600 దినసరి కూలీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్, రాముడు, అలివేలమ్మ, గురు శేఖర్, నగేష్ పాల్గొన్నారు.


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు

స్థాయిని పెంచారు.. సరే సిబ్బందేది..?

- పత్తికొండ రాణా పరిస్థితి అంతేనా..?

ప్రజాశక్తి-పత్తికొండ



పత్తికొండ పోలీసు స్టేషన్‌ను 2018 సంవత్సరంలో అప్ గ్రేడ్ స్టేషన్‌గా స్థాయిని పెంచారు. సిబ్బందిని నియమించడం మాత్రం మరిచారు. స్టేషన్ నుంచి ఎస్ఐ నుంచి సిఐ స్థాయికి అప్‌గ్రేడ్ చేశారు. పత్తికొండలో 30 గ్రామ పంచాయతీలు, 58 వేల జనాభా ఉంది. పోలీసు స్టేషన్ మొత్తం 48 మంది సిబ్బంది ఉండాలి. పోలీసు స్టేషన్‌లో ఒక సిఐ, ఇద్దరు ఎస్ఐలు, ఐదురుగు ఎఎస్ఐలు, ఏడుగురు హెడ్ కానిస్టేబుళ్లు, 12 మంది కానిస్టేబుళ్లు, నలుగురు మహిళాకానిస్టేబుళ్లు, తొమ్మిది మంది హోమ్‌గాడ్స్ ఉన్నారు. మొత్తం 31 మంది ఉన్నారు. 17 మంది సిబ్బంది కొరత ఉంది.ఉన్నవారికి అదనపు బీట్స్ పని భారం పడుతుంది. మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. జిల్లాల విభజన తరువాత పత్తికొండను రెవెన్యూ డివిజన్‌గా మార్చారు. పత్తికొండ రెవిన్యూ డివిజన్ పరిధిలోని జిల్లా సరిహద్దులైన జొన్నగిరి, తుగ్గలి, మద్దికేర పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ఆ పోలీస్ స్టేషన్లో పనిచేసే పోలీసులకు 15శాతం అలవెన్స్ ప్రభుత్వం కల్పిస్తుంది. పత్తికొండలో పనిచేసే పోలీసువారికి 15శాతం అలివేన్స్‌లర కల్పిస్తే పత్తికొండకు రావడానికి పోలీసులు మక్కువ చూపుతారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పోలీసులకు మౌలిక వసతులు కరువు

కర్నూలు జిల్లాలోని అత్యంత వెనుకబడిన ప్రాంతం పత్తికొండ. పత్తికొండ అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజానీకం, ప్రభుత్వ అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పత్తికొండ పట్టణంలోని పోలీస్ క్వార్టర్స్ భవనాలు శిథిలా వ్యవస్థకు చేరాయి. పోలీసులు అక్కడ నివాసం ఉండడానికి పూర్తిగా నిరాకరిస్తున్నారు. పోలీసుల తల్లిదండ్రులకు డాక్టర్లు, పిల్లలు చదువుకోవడానికి ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ లేకపోవడం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం

- అర్బన్ సిఐ మురళీమోహన్



పత్తికొండ పట్టణంలోని పోలీస్ క్వార్టర్స్‌లో భవనాలు శిథిలావస్థకు చేరాయి వాటిని కూల్చేసి కొత్త భవనాలు నిర్మించాలి. పత్తికొండ స్టేషన్‌లో సిబ్బంది కొరత ఉంది. జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన బైక్

- ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - ఆలూరు

మండలంలోని ఎ.గోనెహల్ గ్రామ సమీపంలో ఉన్న మారెమ్మ గుడి వద్ద ఆగి ఉన్న లారీని బైక్ ఢీకొట్టింది. ఒకరు మృతి చెందగా, ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు... బుధవారం గోనెహల్ గ్రామం మారెమ్మ గుడి వద్ద కర్ణాటకకు చెందిన లారీ ఆగి ఉంది. కౌతాళం మండలం ఉప్పరహల్ గ్రామానికి చెందిన మారెన్న కుమారుడు ఫక్కీరప్ప, మరో ఇద్దరు ఆలూరు నుంచి ఆదోని వైపు బైక్‌పై వెళ్తూ ఆగి ఉన్న లారీని ఢీకొట్టారు. ఫక్కీరప్ప అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆలూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆలూరు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

యాసిడ్స్‌ను దుర్వినియోగపరచవద్దు

- విక్రయాలపై అవగాహనలో కర్నూలు డిఎస్‌పి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రసాయనాలు (యాసిడ్స్) వినియోగంలో దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లేదంటే చర్యలు తప్పవని కర్నూలు పట్టణ డిఎస్‌పి విజయ్ శేఖర్ అన్నారు. కర్నూలు పట్టణంలోని బంగారు షాప్స్, బంగారు ఆభరణములు తయారు చేసే స్వర్ణకారులు, బంగారం కరిగించే వారికి రసాయనాల వినియోగంపై కర్నూలు రెండవ పట్టణ పోలీసుస్టేషన్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు పట్టణ డిఎస్‌పి విజయశేఖర్ గోల్డ్ స్మిత్ అసోసియేషన్ మెంబర్స్‌కు, గోల్డ్ కరిగించే అసోసియేషన్ మెంబర్స్‌కు ది పాయిజన్ యాక్ట్1919, పాయిజన్ రూల్స్ 2016 నిబంధనలను వివరించారు. అధిక మొత్తంలో రసాయనాల ను భద్రపరచడం వల్ల కలిగే అనర్థాల గురించి, రసాయనాలను దుర్వినియోగ పరచుకోకుండా చూడాలన్నారు. ఆ రసాయనాలను కలిగి ఉండుటకు, అమ్ముటకు, కొనుటకు, సంబంధించిన నిబంధనలను, లైసెన్స్ సంబంధించిన విషయాలపై వివరించారు. వాటిని అతిక్ర మించిన వారిపై చట్టపరమైన చర్యల గురించి అవగాహన కల్పించారు. కర్నూలు రెండవ పట్టణ సిఐ శ్రీనివాసులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ విజయ్ శేఖర్

ఓటర్ల జాబితా పకడ్బందీగా నిర్వహించండి

- కలెక్టర్ డాక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో భాగంగా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ జి.సృజన బూత్ లెవల్ అధికారులను ఆదేశించారు. బుధవారం కర్నూలు నగరంలోని దండిగేరిలోని 20వ, పెద్దపడఖానాలోని 21వ సచివాలయములను కలెక్టర్, నగరపాలక కమిషనర్ భార్గవ తేజలతో కలిసి తనిఖీ చేశారు. బూత్ లెవల్ అధికారులకు సూచనలు ఇచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని ఓటర్ల లిస్ట్ ప్యూరిఫికేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని బూత్ లెవల్ అధికారులను ఆదేశించారు. ఒకే ఇంటిలో పదిమంది ఓటర్లు ఉన్నట్లయితే అటువంటి ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. వాస్తవానికి సంబంధిత ఓటర్లు ఆ ఇంట్లో లేకపోతే ఫారం 8 ద్వారా తొలగించాలని, ఒకవేళ వారు వేరే ఇంటికి మారినట్లయితే ఫారం 7 ద్వారా వారి చిరునామా మార్పు చేయాలని బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు. ఈ అడిషనల్ కమిషనర్, కర్నూలు రూరల్ తహశీల్దార్ పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

బోగస్ ఓటర్లు నమోదు కాకుండా చూడండి

- కలెక్టర్‌కు అఖిలపక్ష పార్టీలు సూచన

బోగస్ ఓటర్లు నమోదు కాకుండా చూడాలని అఖిలపక్ష పార్టీలు జిల్లా కలెక్టర్ ను కోరారు. ఇంటింటి సర్వే, స్పెషల్ సమ్మరీ రివిజన్-2024ను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్ని రాజకీయ పార్టీలకు కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 పై జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి అఖిలపక్ష పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే, స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2024 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండా 2024 జనవరి 5 నాటికి పటిష్టమైన తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. అందుకు గాను అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ప్రధాన ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024లో ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా బాధ్యతాయుతంగా నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఇఆర్ఒ, ఎఇఆర్ఒ బూత్ లెవెల్ అధికారులకు ఇప్పటికే స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024కు సంబంధించిన శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. ఈనెల 21 నుండి ఆగస్టు 21 వరకు బూత్ లెవెల్ స్థాయి అధికారులతో ఇంటింటి ఓటర్ల పరిశీలన చేస్తారన్నారు. ఆ తర్వాత అందుకు సంబంధించిన మార్పులు, చేర్పులు, తొలగింపులు చేస్తారన్నారు. బూత్ లెవెల్ స్థాయి అధికారులతో ఇంటింటి ఓటర్ల పరిశీలన చేస్తున్న సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎటువంటి అపోహలు ఉండకుండా అన్ని రకాల పార్టీలకు సంబంధించిన వారు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని వారు కూడా భాగస్వామ్యుల అయ్యేలా చూడాలని సదరు బూత్ స్థాయి ఏజెంట్ల జాబితాను జిల్లా ఎన్నికల అధికారి వారి కార్యాలయమునకు సమర్పించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ సూచించారు. గుర్తించిన మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన లిస్ట్ తయారు చేసి అక్టోబర్ 17న సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురిస్తామన్నారు. ప్రచురించిన జాబితాకు సంబంధించిన దరఖాస్తులు , అభ్యంతరాలను అక్టోబర్ 17 నుండి నవంబర్ 30, 2023 వరకు స్వీకరిస్తామన్నారు. దరఖాస్తులు , అభ్యంతరాల స్వీకరణకు అక్టోబరు 28, 29 , నవంబరు 18, 19 తేదీల్లో బూత్ స్థాయిల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తామని, అందుకు సంబంధించిన పరిష్కారం డిసెంబర్ 26 నాటికి పూర్తి చేసి 2024జనవరిన తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఒ నాగేశ్వరరావు, కర్నూలు ఆర్‌డిఒ హరిప్రసాద్, ఎఇఆర్‌ఒలు, ఎలక్షన్ సూపరిడెంట్ మురళి, బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంఛార్జి అరుణ్ కుమార్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రెసిడెంట్ కెఇ.జగదీష్, వైసిపి నుండి పుల్లారెడ్డి, బిఎస్‌పి పార్టీ నుండి మధుకర్, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ ఎల్‌వి ప్రసాద్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

తహశీల్దార్‌కు విఆర్‌ఎల వినతి

ప్రజాశక్తి మద్దికేర



విఆర్‌ఎల సమస్యలు తీర్చాలని మద్దికెర తహశీల్దార్ నాగభూషణంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 సంవత్సరంలో విఆర్‌ఎలు వారి సమస్యల పైన అలంకార్ సెంటర్లో దీక్షలు చేస్తున్న సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి శిబిరానికి వచ్చి మా ప్రభుత్వం వచ్చిన వారంలోనే పేస్కేలు అమలు చేస్తామని చెప్పారన్నారు. 55 సంవత్సరాలు పైబడిన విఆర్‌ఎల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని ఎటువంటి షరతులు లేకుండా గ్రేడ్ వన్ ప్రమోషన్ ఇస్తామని మాటిచ్చారన్నారు. . వైసిపి ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లయినా సమస్యలు ఒక్కటి కూడా పరిష్కరించలేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల పరిష్కారం కోసం దశలవారీగా ఈనెల 20, 21 మండల కేంద్రాల్లో , ఆగస్టు 7, 8 కలెక్టర్ ఆఫీస్ ముందు, ఆగస్టు 25న జగనన్నకు చెబుదాం చలో విజయవాడ కు 25 వేల మందితో చేసే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఎలు ఈరన్న, సుంకన్న, రాముడు, దామోదర్, క్రిష్టప్ప, ఆంజనేయ , శేఖర్ , కోదండ, లక్ష్మీదేవి, అజయ్ , చంద్రశేఖర్, హనీఫ్, రంగన్న బాష , సురేంద్ర, విజయలక్ష్మి, పీరా పాల్గొన్నారు.

ఎరువులు, మందుల దుకాణాల తనిఖీ

ప్రజాశక్తి సి బెళగల్



సి బెళగల్ లో బిస్మిల్లా, మన గ్రోమోర్ కేంద్రాలలో బుదవారం ఎఒ మల్లేష్ కుమార్ తనిఖీ చేశారు. స్టాకు రిజిస్టర్, ధరల పట్టికను, బిల్లు రికార్డులను పరిశీలించి ఎమ్మార్పి ధరలకే ఎరువులు, మందులు అమ్మాలని హెచ్చరించారు. అనంతరం ఆయా మందులను సేకరించి టెస్టులకోసం ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు.

డయల్ యువర్ ఎస్ఇకి 22 ఫిర్యాదులు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్



కర్నూలు ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ నిర్వహించే డయల్ యువర్ ఎస్ఇ కార్యక్రమానికి 22 ఫిర్యాదులు అందాయని ఎస్ఇ. ఎం .ఉమాపతి తెలిపారు. బుధవారం ఆయన చాంబర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బిల్డింగుకు సంబంధించి ఒకటి, లైన్‌కు సంబంధించి రెండు, స్తంభాలకు సంబంధించి రెండు, మీటర్లకు సంబంధించి రెండు, లో వోల్టేజ్‌కు సంబంధించి ఒకటి, కనెక్షన్లకు సంబంధించి రెండు, ఇతరములు 12 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులన్నీ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. ఆర్థిక సంబంధమైన విషయాలు మాత్రమే ఆలస్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇ విజయ భాస్కర్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : కాటసాని

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు . బుధవారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామంలో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కల్లూరు మండలంలోని కొంగణపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమానికి కాటసాని రాంభూపాల్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై,ప్రసంగించారు. అర్హులందరికీ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉలిందకొండ వైసిపి నాయకులు కెవి రమణరెడ్డి, గ్రామ సర్పంచు సుంకులమ్మ, ఎంపిటిసి అనురాధ, ఎ.చంద్రకళ,గ్రామ వార్డు మెంబర్స్ , అనుముల శీనయ్య, ఏ వి రమణ, మత్స్యకారుల సంఘం రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ బి.శ్రీనివాసులు,గ్రామ వైస్ సర్పంచ్ దీపనాయక్, ఏ.కాశయ్య, కె.సుదర్శన్ రెడ్డి, నాగేష్ , నాగన్న చంద్ర,విద్యకమిటి చేర్మేన్ టిక్రిష్ణ, వెంకటేశ్వర్లు లక్యానాయక్, మండల జడ్పీటీసీ ఆల ప్రభాకర్ రెడ్డి, కల్లూరు సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి,కర్నూలు జిల్లా కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కల్లా వెంకట రమణారెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

క్రిష్ణగిరి తహసిల్దార్‌గా రాజేశ్వరి

ప్రజాశక్తి-క్రిష్ణగిరి


పి రాజేశ్వరి

మండల తహశీల్దారుగా నియమితులైన పి రాజేశ్వరి బుధవారం బాధ్యతలు స్వీక రించారు. ఆమెకు విఆర్‌ఒలు బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. తమశీల్దార్ పి రాజేశ్వరి బాధ్యతలు తీసుకున్న అనంతరం విఆర్‌ఒల సమావేశం ఏర్పాటు చేశారు. రెవెన్యూ సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. ఆ సమస్యలు పరిశీలించి తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు

అతినా విద్యార్థి రాష్ట్రస్థాయిలో ప్రతిభ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ పోటీలలో అతినావిద్యార్థి అయినా టీ ఆకాష్ గోల్డ్ మెడల్ సాధించే ప్రతిభ కనబరిచారు. బుధవారం పాఠశాలల ఆవరణం లో ప్రిన్సిపల్ కెబి జ్యోతి అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పోటీలలో ఉన్నత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించినందుకు టి. ఆకాష్‌ను అభినందించారు. అదేవిధంగా అక్టోబర్‌లో చండీగడ్ లోజరిగే జాతీయస్థాయి పోటీలకుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , వ్యాయామ ఉపాధ్యాయులు కరాటే మాస్టర్ పాల్గొన్నారు.

మహాపాదయాత్రకు సహకరించండి


కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు జి.రామకృష్ణ తదితరులు

-జిల్లా సమగ్ర అభివద్ధికి రూ 10 వేల కోట్లు అవసరం

-పలుచోట్ల ప్రచారం జాతాలు-నాయకులకు వినతులు

ప్రజాశక్తి-కర్నూలు విలేకరులు

జిల్లా సమగ్రాభివృద్ధికి సహక రించాలని, 26 నుంచి 31 వరకు జరిగే మహా పాదయాత్రలో కలసి రావాలని కోరుతూ బుధవారం కర్నూలు, ఓర్వకల్లు, క్రిష్ణగిరి, గూడూరు, సిబెళగల్, తుగ్గలి తదితర ప్రాంతాల్లో ప్రచార జాతాలు సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార జీపు జాతాలు పర్యటించాయి.

మహాపాద్రలో భాగస్వామ్యులు కావాలి

జి.రామకష్ణ సిపిఎం జిల్లా కార్యదర్శి

క్రిష్ణగిరి: క్రిష్ణగిరి మండలంలో సిపిఎం ఆధ్వర్యంలో జీపుజాతాకు సిపిఎం జిల్లా నాయకులు నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సుభ్యులు జి.రామకష్ణ మాట్లాడుతూ వర్షం వస్తే పంటలు లేకుంటే లేని పరిస్థితి పలుచోట్ల ఉందని తెలిపారు. సిపిఎం క్రిష్ణగిరి మండలంలో సమస్యలను అధ్యయనం చేసి సచివాలయాలలో వినతిపత్రాలు అందించిందని తెలిపారు. హంద్రీనీవా ద్వారా మండలంలోని రైతులందరికీ సాగు, తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈనెల 26 నుండి 31 వరకు చేసే మహా పాదయాత్రలో, 31న కలెక్టర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం బందానికి విఆర్‌ఎలు, లు, ఆశ, కస్తూరీబా గాంధీ టీచర్స్ వినతి పత్రాలు సమర్పించారు. మండలంలో క్రిష్ణగిరి తోగర్చేడు, ఎరుకల చెరువు, ఆగవేలి, కంబాలపాడు కోయిలకొండ, కర్లకుంట, మాదాపురం, అముకతాడు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాగేష్ , నాయకులు మాధవస్వామి, గోపాల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

-కర్నూలు హాస్పిటల్ : జిల్లా సమగ్ర అభివృద్ధికి రూ.పది వేల కోట్లు కేటాయించాలని సిపిఎం ఓర్వకల్లు మండలం కార్యదర్శి బి.నాగన్న, నాయకులు శ్రీధర్ డిమాండ్ చేశారు. రెండు రోజులపాటు మండలంలో జీపు జాతాను మధుసూదన్ అధ్యక్షతన ప్రారంభమైంది. బి.నాగన్న , నాయకులు జి. శ్రీధర్, వి.సుధాకర్ మాట్లాడారు. నాయకులు మాసుం బాష, సలాం బాష,రోశన్న, బుజ్జన్న, మధు వెంకటేశ్వర్లు లక్ష్మన్న శివ పాల్గొన్నారు.

గూడూరు: గూడూరు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో జీపు జాతను ప్రారంభించారు. మండల కార్యదర్శి జె. మోహన్ మాట్లాడారు. మండలంలోని అనేక ప్రధాన సమస్యలను ప్రస్తావించారు. కోడుమూరు సిపిఎం మండల కార్యదర్శి, గూడూరు మండల నాయకులు రాజశేఖర్, వెంకటేశ్వర్లు గూడూరు నాయకులు తెలిపారు.

కర్నూలు కార్పొరేషన్: సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ,ప్రచార పాదయాత్ర ఎస్.మహబూబ్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ ప్రచార యాత్ర ఎర్ర బురుజు, సాయిబాబా థియేటర్, ఎల్ బి ఎస్ నగర్, సెంట్రల్ లైబ్రరీ , ఖండేరి,ఖిల్లా వీధి ,అలిషేర్ బాగ్, గడియారం హాస్పిటల్ వరకు సాగింది. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు మొహమ్మద్ షరీఫ్, అబ్దుల్ దేశాయ్, కె.రామకష్ణ లు ప్రసంగించారు.

తుగ్గలి: సిపిఎం మహాపాదయాత్ర జయప్రదం చేయాలని కోరుతూ తుగ్గలి మండలం ముక్కెళ్ళ గ్రామంలో సిపిఎం జిల్లా నాయకులు హనుమంతు జీపుజాతాను ప్రారంభించారు. ఆయన మాట్లా డుతూ జిల్లాలో పలు సమస్యలతో ప్రజలు, రైతులు సతమతమవుతున్నారన్నారు. సిపిఎం మండల కమిటీ కార్యదర్శి శ్రీరాములు, రైతు సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, కొండారెడ్డి, రంగస్వామి, సురేంద్ర, రంగరాజు పాల్గొన్నారు.

సి.బెళగల్ : సి బెళగల్ మండలంలో మొదటి రోజు జీపుజాతను బురాన్ దొడ్డి, బైతోలి, మారందొడ్డి, బ్రాహ్మణ దొడ్డి, పోలకల్ వీధుల్లో తిరిగారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ప్రజలకు సూచించారు. సమస్యల పరిష్కారానికి పాలకులు కృషి చేయాలన్నారు. భవిష్యత్తులో పోరాటాలను ఉధృతం చేస్తామన్నారు. సిపిఎం కోడుమూరు మండల కార్యదర్శి గఫుర్‌మియ్యా, జిల్లా కమిటీ సభ్యులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహ్మద్ షరీఫ్



మాట్లాడుతున్న మంత్రి గుమ్మనూరు జయరామ్

మాట నిలబెట్టుకోవడం జగన్‌కే సాధ్యం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్

ప్రజాశక్తి - హోళగుంద

ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే సాధ్యమవుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. బుధవారం మండలంలోని ఇంగలదహాలు గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ప్రతి సంక్షేమ పథకమూ అందించారని తెలిపారు. రూ.44 లక్షలతో తాగునీటి సంపు, ఇంటింటికీ కుళాయి కలెక్షన్లు అందించినట్లు చెప్పారు. రూ.20 లక్షలతో డ్రెయినేజీ, సిసి రోడ్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంతకుముందు 'జగనన్న సురక్ష'లో భాగంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందించారు. దేవరగట్టు ఆలయ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, వైసిపి ఆలూరు నియోజకవర్గ బాధ్యులు నారాయణస్వామి, ఎంపిడిఒ వై.రాధ, హౌసింగ్ అధికారి బి.ఆదినారాయణ, పిఆర్ ఎఇ సోమప్ప, ఎఇ ఆనంద్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలను పరిశీలించాలి

- డిప్యూటీ కలెక్టర్ రమా

ప్రజాశక్తి - కోసిగి



పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న అధికారులు

ఈనెల 21 నుంచి ఆగస్టు 21 వరకు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ తిరిగి ఓటర్ల జాబితాను పరిశీలించాలని మంత్రాలయం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్, డిప్యూటీ కలెక్టర్ రమా తెలిపారు. బుధవారం కోసిగి జిల్లా పరిషత్ బాలుర బాలికల ఉన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. కేంద్రంలో ఓటర్లకు అనుకూలంగా గదులు, మౌలిక వసతులు, వికలాంగులకు ర్యాంపు, సౌకర్యాలు పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటర్లు జాబితాలో ఫామ్-6 లో పేర్లు నమోదు చేయించాలని తెలిపారు. ఇతర పట్టణాల్లో స్థిరపడినవారు, మరణించిన వారి పేర్లను ఫామ్-7 పేర్లు నమోదు చేసి తొలగించాలన్నారు. అధికారులు ఈ సర్వేను ఇంటింటికీ తిరిగి పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. తహశీల్దార్ రుద్రగౌడ్, మండల సర్వేయర్ బసవరాజు, విఆర్‌ఒలు బసవరాజు, మయూరి, లింగన్న, బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

- విరుపాపురం సర్పంచి ప్రహ్లాద యాదవ్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్



మొక్కలు నాటుతున్న సర్పంచి ప్రహ్లాద యాదవ్

మొక్కలు నాటి.. పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని విరుపాపురం సర్పంచి ప్రహ్లాద యాదవ్ కోరారు. బుధవారం మండలంలోని విరుపాపురం గ్రామం ప్రధాన రోడ్డుకు ఇరువైపులా తంగరడోన ప్రధాన రోడ్డు నుంచి బినిగేరి మారెమ్మ దేవాలయం వరకు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ఎన్ఆర్ఈజిఎస్ ఆధ్వర్యంలో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటినట్లు తెలిపారు. మొక్కల పెంచితే పర్యావరణానికి మేలు చేసిన వారమవుతామని, మనిషికి గాలి లేకపోతే జీవించలేడని చెప్పారు. ఆక్సిజన్‌ను అందించేవి చెట్లే అని తెలిపారు. వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవాలంటే మొక్కల వల్లే సాధ్యమవుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి విషయాలను గుర్తించుకొని రోడ్లకు ఇరువైపులే కాకుండా, నివాసాల దగ్గర, పొలం గట్లపైనా మొక్కలు నాటి పరిరక్షించుకోవాలని కోరారు. విరుపాపురం ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

శాంతిభద్రతలపై దృష్టి సారించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మండలంలో శాంతిభద్రతలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి కోరారు. బుధవారం పెద్దకడబూరు ఎస్ఐగా మహేష్ కుమార్ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మండల పరిస్థితుల గురించి చర్చించారు. తప్పు చేసిన వారు ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని సూచించారు.

మహా పాదయాత్రను జయప్రదం చేయండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాధాకృష్ణ - సిపిఎం ఆధ్వర్యంలో జీపుజాతాలు, కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-ఆలూరు

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ఈనెల 26 నుంచి 31 వరకు ఆదోని నుంచి కర్నూలు వరకు చేపట్టే మహా పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ కోరారు. బుధవారం నియోజకవర్గ జీపు జాతాలో భాగంగా నాలుగో రోజు బిలేహాల్, అరికెర, కొట్టాల, మొలగవల్లి, హత్తిబెళగల్, అగ్రహారం, కురవల్లి, ఆలూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆలూరు నియోజకవర్గం కర్నూలు జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతమని తెలిపారు. వేదవతి, నగరడోన రిజర్వాయర్ల నిర్మాణం పూర్తి చేస్తే రైతులకు సాగు, తాగునీరు అందించవచ్చని తెలిపారు. జింకల నుంచి పంటలను రక్షించడానికి జింకల పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమస్యలపై ఏళ్ల తరబడి వామపక్షాలు, ప్రజాసంఘాలు, రైతులు, ప్రజలు మొరపెట్టుకుంటున్నా ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. సిపిఎం తాలూకా నాయకులు కెపి.నారాయణ స్వామి, నాయకులు షాకీర్, కృష్ణ, ఈరన్న, వీరేష్, నాగరాజు, విఠల్, మైనా, గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ నాయకులు గిరిమూర్తి పాల్గొన్నారు. **ఆదోని** పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పెండింగ్‌లో ఉన్న బైపాస్ రోడ్డు పనులు ప్రారంభించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఆదోని, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి 31 వరకు ఆదోని నుంచి కర్నూలు కలెక్టరేట్‌కు జరిగే మహా పాదయాత్ర జయప్రదం చేయాలని ఆదోని పట్టణంలో మట్కార్ గేరి, ఫరిస్సా మొహల్లా, వెంకన్నపేట, చిన్న మార్కెట్ ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జిల్లా నుంచి రాజకీయంగా అత్యున్నత పదవులు, ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా ఇలా ఎన్నో పదవులు పొందినా కర్నూలు జిల్లా అభివృద్ధికి చేసింది శూన్యమని విమర్శించారు. ఆదోని ఒకప్పుడు పరిశ్రమలతో కళకళలాడుతూ ఉండేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న మహా పాదయాత్రకు ప్రజలు మద్దతు పలకాలని కోరారు. సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణ నాయకులు గోపాల్, తిప్పన్న, వీరేష్, శ్రీనివాసులు, కృష్ణమూర్తి పాల్గొన్నారు. **పెద్దకడబూరు** బస్టాండ్‌లో సిపిఎం ఆధ్వర్యంలో జీపుజాతా నిర్వహించారు. ఈనెల 26 నుంచి 31 వరకు ఆదోని నుంచి కర్నూలు వరకు వందలాది మందితో జరిగే సిపిఎం మహా పాదయాత్రను జయప్రదం చేయాలని జీపుజాతా సాగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు, మండల కార్యదర్శి తిక్కన్న, కార్యదర్శి వర్గసభ్యులు కె.పరమేష్, వ్యకాస నాయకులు చిన్నతుంబలం హనుమంతు, ఉప్పర శ్రీనివాసులు, ఉప్పర ఈరన్న, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి నాగిరెడ్డి, దేవదాసు, చిన్న తుంబలం రాజు మాట్లాడారు. మండలలో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని, పెద్దకడబూరు ఎస్సీ పేటలో ఆది ఆంధ్ర స్కూల్ నుంచి జడ్‌పి హైస్కూల్ వరకు శాశ్వత డ్రెయినేజీ ఏర్పాటు చేయాలని కోరారు. మండలంలోని విశ్వబ్రాహ్మణులకు రెడ్డీస్‌కు మూడు ఎకరాల శ్మశాన వాటికను ఏర్పాటు చేయాలని తెలిపారు. మండలం నుంచి బైచిగేరి వరకు రోడ్లు వేయాలని, పెద్దకడబూరులో ఉండే దొడ్డిమేకల, హెచ్.మురువణి గ్రామం నుంచి ఎమ్మిగనూరు వరకు తారురోడ్డు వేయాలని కోరారు. ఎస్సీ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, కల్లుకుంట గ్రామంలో వాటర్ గ్రేడింగ్ ద్వారా ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేయాలని తెలిపారు. కల్లుకుంట గ్రామానికి ఆదోని డిపో బస్సు ఏర్పాటు చేయాలని, చిన్నతుంబలం గ్రామం సిపిఎం కార్యాలయం నుంచి అర వెంట బసప్ప వరకు రోడ్డు వేయాలని కోరారు. చిన్నతుంబలం గ్రామం పెద్దతోట విద్యుత్ మెయిన్ లైన్ మార్చాలని, విద్యుత్ స్తంభాలు వేయాలని తెలిపారు. బాపురం గ్రామానికి జగనన్న స్థలాలివ్వాలని, పీకలబెట్ట గ్రామం రైల్వే గేటు ఏర్పాటు చేయాలని కోరారు. జగనన్న స్థలాలు ఇవ్వాలని తెలిపారు.



ఆలూరులో మాట్లాడుతున్న రాధాకృష్ణ



ఆదోనిలో మాట్లాడుతున్న రామాంజనేయులు



పెద్దకడబూరులో జీపుజాతాను ప్రారంభిస్తున్న వెంకటేశులు

పట్టణంలోని వార్డుల అభివృద్ధే లక్ష్యం

- వైసిపి సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి లక్ష్యమని వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలో 19వ వార్డు ఇందిరా నగర్‌లో రూ.3 లక్షలతో తాగునీటి పైపులైన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు.

ఎమ్మిగనూరు రూరల్ : వైసిపి పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. మండలంలోని కోటెకల్ సచివాలయం-1, చెన్నాపురం సచివాలయం-2లో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎంపిపి గొల్ల కేశన్న, సర్పంచి లక్ష్మన్న, వై.వెంకటేశ్వర్లు, కన్వీనర్లు లింగన్న పాల్గొన్నారు.



చెన్నాపురంలో మాట్లాడుతున్న జగన్మోహన్ రెడ్డి

అన్నదానానికి రూ.20 వేల విరాళం

ప్రజాశక్తి - చిప్పగిరి

నేమకల్లు పంచాయతీలోని మజరా గ్రామమైన సంగాల గ్రామంలో ఈనెల 24న ఆంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన చేస్తుండగా భక్తులకు, ప్రజలకు అన్నదానానికి జడ్‌పిటిసి విరుపాక్షి రూ.20 వేల విరాళం అందజేశారు. అన్నదానానికి సహాయం అందించాలని సంగాల గ్రామ పెద్దలు జడ్‌పిటిసి విరుపాక్షిని కోరారు. బుధవారం జడ్‌పిటిసి విరుపాక్షి సంగాల గ్రామానికి వెళ్లి విగ్రహ ప్రతిష్టాపన చేసే దేవాలయాన్ని పరిశీలించి ఆ గ్రామ పెద్దలకు రూ.20 వేలు విరాళంగా అందజేశారు. జడ్‌పిటిసి విరుపాక్షికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎంపిటిసి భీమలింగ, గ్రామ పెద్దలు పూలమాల, శాలువా వేసి సన్మానించారు. సుంకులమ్మ అవ్వ దేవాలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. వైసిపి మాజీ కన్వీనర్ ఓబులేసు, మాజీ ఎంపిటిసి మల్లికార్జున, వాల్మీకి మండల అధ్యక్షులు లోకనాథ్ పాల్గొన్నారు.



సంగాల గ్రామ పెద్దలకు నగదును అందజేస్తున్న జడ్‌పిటిసి విరుపాక్షి

క్రీడల్లో ఆదోని కీర్తిని చాటాలి

- ఆదోని క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విట్టా రమేష్

ప్రజాశక్తి - ఆదోని

క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఆదోని ప్రతిష్టతను పెంచాలని ఆదోని నియోజకవర్గ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విట్టా రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు ముజీబ్ అహ్మద్ కోరారు. బుధవారం పట్టణానికి చెందిన విద్యార్థిని సంజన, వన్సిక కర్నూలు జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైన సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పట్టణంలోని కిడ్డీస్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న సంజన, వన్సిక క్రికెట్ పట్ల ఆసక్తి చూపేవారని తెలిపారు. ఆసక్తిని గమనించిన కోచ్ బాలాజీ రావు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారన్నారు. ఇటీవల కర్నూలు జట్టుకు అండర్-15, 19 లెవెల్‌లో జట్టుకు ఎంపికయ్యారని చెప్పారు. ఈనెల 21 నుంచి 23 వరకు తిరుపతి జిల్లా వెంకటగిరిలో జరిగే అంతర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడతారన్నారు. అక్కడ మంచిగా ప్రతిభ చాటి రాష్ట్ర జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఆదోని పట్టణం నుంచి ఇప్పటికే అంజలి శర్వాణి జాతీయ జట్టుకు ఎంపికై ప్రతిభ చాటారని తెలిపారు. ఇండియా, బంగ్లాదేశ్ మధ్య జరిగే మ్యాచ్‌లో అంజలి శర్వాణి పాల్గొంటున్నారని తెలిపారు. అదే తరహాలో రాణించాలని అభినందించారు. గత 20 ఏళ్లుగా క్రికెట్ అసోసియేషన్ ద్వారా క్రీడాకారులను తీర్చిదిద్ది ప్రోత్సాహం అందిస్తున్నామని కార్యదర్శి వెంకటేశులు తెలిపారు. క్రీడాకారులకు తమ వంతు సహాయ, సహకారాలు ఉంటాయని వివరించారు.



క్రికెట్ క్రీడాకారిణిని అభినందిస్తున్న విట్టా రమేష్

వేధింపులకు గురవుతున్న సచివాలయ ఎఎన్ఎంలు

- చోద్యం చూస్తున్న వైద్య, ఆరోగ్యశాఖాధికారులు

ప్రజాశక్తి - ఆదోని

తల్లి, బిడ్డ ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ఎఎన్ఎంలను నియమించింది. మరింత సదుపాయం కల్పించే దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయాలకు హెల్త్ సెక్రటరీలుగా ఎఎన్ఎంలను నియమించారు. వారి జాబ్ చార్ట్ ప్రకారం వైద్యాధికారులు విధులు చేయించుకోవాల్సి ఉంది. పట్టణంలో మాత్రం వైద్య, ఆరోగ్యశాఖకు సంబంధించిన విధులతోపాటు ఇతర పనులు చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని ఎఎన్ఎంలు వాపోతున్నారు. ఫ్రైడే డ్రైడే, ఇమ్యునైజేషన్ చేయాల్సి ఉంది. ప్రస్తుతం సీజనల్ ఫీవర్ సర్వే చేయాలని వైద్యాధికారులు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమయంలోనే బిఎల్ఒగా అదనపు బాధ్యతలు అప్పగించడంతో పని ఒత్తిడికి గురవుతున్నారు. డిపార్ట్‌మెంటల్ పనులతో సతమతమవుతున్న తమకు సడలింపు ఇవ్వాల్సింది పోయి కచ్చితంగా బిఎల్ఒగా సమావేశాలకు హాజరుకావాలని అధికారులు హుకుం జారీ చేయడం ఏమిటని ఇప్పుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు తమకు ఇతర అదనపు బాధ్యతలు లేకుండా చూడాలని కోరుతున్నారు.

ప్రతిఒక్కరూ ఓటుహక్కు నమోదు చేయించుకోవాలి

- ఆర్ఒ మల్లికార్జునుడు

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని ఆర్ఒ మల్లికార్జునుడు తెలిపారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ అధ్యక్షతన మండలంలోని బిఎల్ఒలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఒ మాట్లాడారు. ఈనెల 21 నుంచి ఆగస్టు 21 వరకు ఓటరు నమోదుతో పాటు మార్పులు, చేర్పులు, సవరణ చేయాలన్నారు. అధికారులు ఎప్పుడు అడిగినా ఓటరు జాబితా సిద్ధం చేసి సిద్ధంగా ఉండాలన్నారు. ఏ ఒక్కరూ నిర్లక్ష్యం చేయకూడదని, గ్రౌండ్ లెవెల్ వారీగా జాబితా తయారు చేయాలని తెలిపారు. బిఎల్ఒలు ప్రతి ఇంటికీ తిరిగి 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి, ఓటు నమోదు చేయించుకునేందుకు ముందుకొచ్చే విధంగా కృషి చేయాలన్నారు. హౌసింగ్ ఇన్‌ఛార్జీ భవ్య, బిఎల్ఒలు మల్లికార్జున, నాయక్, తిమ్మప్ప, రంగన్న, క్రిష్టప్ప, పెద్దన్న, వీరన్న, పవన్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మాజీ సర్పంచి వెంకటేశప్ప మృతి

ప్రజాశక్తి-ఆలూరు



మండలంలోని హులేబీడు మాజీ సర్పంచి వెంకటేశప్ప (98) మంగళవారం రాత్రి మృతి చెందారు. బళ్లారిలో ఉన్న తన మూడో కుమారుని ఇంట్లో మృతి చెందగా స్వంత గ్రామమైన హులేబీడుకు తీసుకొచ్చి బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. మండలంలో 25 ఏళ్లు (1960 నుంచి 85 వరకు) ఏకధాటిగా హులేబీడు సర్పంచిగా వెంకటేశప్ప సేవలందించారు. మూడు సార్లు సర్పంచి పోటీలో గెలవగా, రెండు సార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వెంకటేశప్పకు ఐదుగురు కుమార్తెలు, ఆరుగురు కుమారులు ఉన్నారు.

కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - గోనెగండ్ల



మండలంలోని హెచ్.కైరవాడి గ్రామంలో కౌలు రైతు బోయ జయరాముడు ఆత్మహత్య చేసుకున్నట్లు గోనెగండ్ల ఎస్ఐ తిమ్మారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... హెచ్.కైరవాడి గ్రామానికి చెందిన బోయ జయరాముడు (27)కు భార్య జయలక్ష్మి, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. జయరాముడు కొన్నేళ్లుగా తనకున్న రెండున్నర ఎకరాల పొలంతో పాటు నాలుగు ఎకరాల పొలం కౌలుకు తీసుకొని పంటలు సాగు చేస్తున్నారు. మూడేళ్లుగా పంటలు సరిగా రాక సుమారు రూ.2 లక్షలకు పైగా అప్పులు చేశారు. అప్పులు తీర్చలేక మంగళవారం ఉదయం పొలంలోనే పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం కర్నూలు వైద్యశాలకు తరలించారు. అక్కడ కోలుకోలేక బుధవారం మృతి చెందారు. మృతుని భార్య జయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గ్రామాల సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని 33 గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గసభ్యులు బాలకృష్ణ కోరారు. బుధవారం ఎంపిడిఒ రాణెమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా అపరిశుభ్రత నెలకొందన్నారు. డ్రెయినేజీ కాలువలు తీయక, బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. వీధిలైట్లు, సిసి రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. తాగునీటి సమస్యతో ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేకపోతే ప్రజలతో కలిసి ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. రైతు సంఘం మండల అధ్యక్షులు మధు రెడ్డి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి శివ, రామాంజనేయులు, వెంకటేష్, వీరేష్, కాశన్న, వీరభద్ర పాల్గొన్నారు.

శివారు కాలనీ ప్రజలకూ

కనీస సౌకర్యాలు కల్పించాలి : సిపిఎం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు



అధ్వానమైన రోడ్లను చూపుతున్న నాయకులు

శివారు కాలనీల్లోని ప్రజలకు కూడా కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఎం పట్టణ నాయకులు రాముడు, లక్ష్మీ నరసయ్య డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని గూడూరు బైపాస్ రోడ్డు, దోబిఘాట్ ఏరియా ప్రాంతాల్లో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ ప్రాంతంలో మురుగునీరు, వర్షపు నీరు నిల్వ ఉండడంతో ప్రజలకు డెంగీ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, వెంటనే రోడ్లను మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రోడ్డుతో పాటు డ్రెయినేజీ వ్యవస్థ, వీధిలైట్లు, విద్యుత్ వైర్ల, బోరింగ్ మరమ్మతులు తదితర సమస్యలు ఉన్నాయని, వీటిని వెంటనే మున్సిపల్ అధికారులు పరిష్కరించాలని కోరారు. ఈనెల 26 నుంచి 31 వరకు సిపిఎం చేపట్టే మహా పాదయాత్రలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం వార్డు నాయకులు కె.మాదన్న, రామన్న, రాఘవేంద్ర, వలీ, వీరేష్, రమేష్ పాల్గొన్నారు.

'జనసేన' సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- జనసేన ఇన్‌ఛార్జీ లక్ష్మన్న

ప్రజాశక్తి - కౌతాళం

జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జనసేన మంత్రాలయం ఇన్‌ఛార్జీ లక్ష్మన్న తెలిపారు. బుధవారం మండలంలోని ఎరిగేరి, తోవి, బదినేహాల్, కుంటనహాల్, ఉప్పరహాల్, రౌడూర్ గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలను చైతన్య పరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో పార్టీ బలపేతం, కార్యకర్తలను చైతన్య పరిచేందుకు గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. వచ్చే 2024 ఎన్నికల్లో జనసేన కార్యకర్తలు సైనికుల్లాగా పని చేయాలని కోరారు. జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తారని, జనసేన తరపున ఎమ్మెల్యేలూ గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. రామాంజనేయులు, చిన్న, ఎర్రిస్వామి, సుమిత్ర, రాంప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనసేన ఇన్‌ఛార్జీ లక్ష్మన్న

టిడిపితోనే రాయలసీమ అభివృద్ధి

- తెలుగు యువత నాయకులు రాజా సాహెబ్

ప్రజాశక్తి - దేవనకొండ



గోడపత్రికను విడుదల చేస్తున్న రాజాసాహెబ్

రాయలసీమ అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని తెలుగు యువత నియోజకవర్గ నాయకులు పి.రాజా సాహెబ్, టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ తెలిపారు. బుధవారం ఆలూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు రామన్న, చిన్న బాబు ఆదేశాల మేరకు మిషన్ రాయలసీమ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. టిడిపి అధికారంలోకి వస్తే నారా లోకేష్ చెప్పిన విధంగా రాయలసీమను ఏవిధంగా అభివృద్ధి చేయాలో, ఎలా చేస్తారో వివరించారు. తెలుగు యువత మండల అధ్యక్షులు పి.ఖాసీం, మాజీ ఎంపిటిసి ఆకుల వీరేష్, తలమరి సర్పంచి రాజు, సీనియర్ నాయకులు పి.మలకన్న, డీలర్ బండ్లయ్య, రాజగోపాల్ గౌడ్, నాగేశ్వరరావు, బేల్దారు సుభాన్, కుంకునూరు రామాంజనేయులు, ఐటిడిపి రామాంజనేయులు, టైలర్ సలాం పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో ప్రజలకు భరోసా

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

వైసిపి పాలనలో ప్రజలకు సేవలందించి 'మేమున్నామ'ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భరోసా కల్పిస్తున్నారని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని కాచాపురం, ఖగ్గల్లు గ్రామాల్లో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ సచివాలయాల ఏర్పాటుతో సేవలు ప్రజల చెంతకు చేరాయని తెలిపారు. ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో గృహ నిర్మాణాలు ఏయే స్టేజ్‌లలో ఉన్నా త్వరగా పూర్తి చేయాలని కోరారు. అధికారులు ఎలాంటి సమస్యలున్నా లబ్ధిదారులకు వివరించి పరిష్కరించాలని తెలిపారు. పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం 745 ధ్రువీకరణ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. వైసిపి మండలాధ్యక్షులు భీమిరెడ్డి, ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పిఎల్‌జి.కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, ఎంపిడిఒ మణిమంజరి, ఇఒఆర్‌డి ప్రభావతి, ఎస్ఐ కిరణ్ బాబు పాల్గొన్నారు. **నందవరం**లోని సచివాలయం-3లో శ్రీబీరలింగేశ్వర ఫంక్షన్ హాలులో లబ్ధిదారులకు 'జగనన్న సురక్ష' ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతాయని తెలిపారు. వైసిపి సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, కన్వీనర్ జె.శివారెడ్డి గౌడ్, లక్ష్మి కాంత్ రెడ్డి, నందవరం, ముగతి సర్పంచులు తోట సావిత్రి, విరుపాక్షిరెడ్డి, జడ్‌పిటిసి నిఖిల్ చక్రవర్తి, డిటి రఘువీరా, ఎంపిడిఒ దశరథ రామయ్య, ఎస్ఐ తిమ్మయ్య, ఇఒఆర్‌డి ఈశ్వరయ్య, పంచాయతీ సెక్రటరీ రంగనాయకులు, ఎపిఎం వీరన్న, నాయకులు రమేష్ గౌడ్, మీసాల సంపత్ గౌడ్, చాంద్ తాత, చుక్క మల్లేష్, ఎన్.లింగమూర్తి, ఎల్లాగౌడ్ పాల్గొన్నారు. **కోసిగి** మండలంలోని ఆర్లబండ సచివాలయంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసిపి మండల ఇన్‌ఛార్జీ మురళీమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 'జగనన్న సురక్ష'ను పంచాయతీ కార్యదర్శి పరశురాం అధ్యక్షతన నిర్వహించారు. ఎంపిపి ఈరన్న ముఖ్యఅతిథిగా హాజరయి మాట్లాడారు. మండల నాయకులు నాడిగేని నాగరాజు, బుళ్లి నరసింహులు, ఎంపిటిసి తాయమ్మ, పరశురాం, గాదిరెడ్డి, హనుమప్ప, వెంకటేష్, ఆదెప్ప, ఆనంద్, అంజినయ్య, నర్సప్ప, ఇస్మాయిల్, రామాంజి పాల్గొన్నారు. **కౌతాళం** మండలంలోని సులేకేరి గ్రామంలో 'జగనన్న సురక్ష' నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి అమ్రేష్, వైసిపి మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద చారి మాట్లాడారు. ప్రజలు జనన, మరణ, ఆదాయం, కుల ధ్రువీకరణ పత్రాలతో పాటు, రేషన్ కార్డుల్లో చేర్పులు తదితర పనుల కోసం ఎంతో ఇబ్బంది పడేవారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వెంకటరామిరెడ్డి, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కో ఆప్షన్ సభ్యులు మాబు సాబ్, ఎంపిడిఒ సుబ్బరాజు, ఆర్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.



మంత్రాలయంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే



నందవరంలో ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న పాపిరెడ్డి



కోసిగిలో ధ్రువపత్రాలను అందజేస్తున్న ఎంపిపి,



కౌతాళంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపిపి అమ్రేష్





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్

జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.20 వేల కోట్లు అవసరం

- సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి
- నంద్యాల పట్టణాభివృద్ధిపై దృష్టి పెట్టాలి
- వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రావాలి
- ప్రజాశక్తి రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల జిల్లా నీటి పారుదల సౌకర్యాలున్నా పూర్తి స్థాయిలో అభివృద్ధికి నోచుకోలేదని, జిల్లా సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం రూ.20 వేల కోట్లు నిధులు కేటాయించాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు సూచించారు. విద్యా, వైద్య సదుపాయాలను మెరుగు పరచాలని, మౌలిక సదుపాయల కల్పన కోసం, తాగు, సాగునీటి పథకాలు, యువత ఉపాధికి పరిశ్రమలు నెలకొల్పాని కోరారు. ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 'నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధి'పై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. బుధవారం నంద్యాల రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ డి.మౌలాలి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రామకృష్ణ విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయకులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చింతలయ్య, తదితరులు మాట్లాడారు. వారి మాటల్లో.....

సమావేశంలో ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సురేష్, ప్రజాశక్తి నంద్యాల డివిజన్ ఇంచార్జ్ మల్లికార్జున, సర్క్యులేషన్ ఇంచార్జ్ శివ, ప్రజాశక్తి విలేకరులు సోమశేఖర్, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధి కి ప్రత్యేక నిధులు కేటాయించాలి



ఆత్మకూర్-దోర్నాల మధ్య ఎక్కువగా అడవుల్లో వెదురు ఉత్పత్తి అవుతుంది. పేపర్ మిల్ ఏర్పాటు చేయాలి. జిల్లా కేంద్రంలో ఎయిమ్స్ తరహా ఆసుపత్రిని ఏర్పాటు చేస్తే మంచి వైద్యం అందుతుంది. జిల్లాలో మైనింగ్, ఖనిజ సంపద ఎక్కువ కాబట్టి మైనింగ్ యూనివర్సిటీతోపాటు, మైనింగ్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకు రావాలి. నంద్యాల పట్టణంలో తాగునీటి శాశ్వత పరిష్కారం చూపాలి. జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.20 వేల కోట్లు కేటాయించాలి.

- టి. రమేష్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి.

జిల్లా కేంద్రంలో మౌలిక సదుపాయాల అవసరం

నంద్యాల జిల్లా అయినప్పటికీ నేటికీ జిల్లా కేంద్రంలో మౌలిక సదుపాయాలు లేవు. ఇప్పటికీ జిల్లా కలెక్టర్‌కు శాశ్వత కార్యాలయం లేదు. ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రాజెక్టులు ఉన్నా పూర్తి స్థాయిలో నీటి వినియోగం లేదు. పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి.

- రామకృష్ణారెడ్డి, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్.

నంద్యాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి



నంద్యాల జిల్లా పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలి. దేవాలయాలు, బెలూంకేవ్స్ తదితర వానిటి ఆధునీకరించి సౌకర్యాలను మెరుగు పరచాలి. నంద్యాల ఏరియాలో సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. కానీ అవి కేవలం రైల్వే వారికే లాభాన్ని చేకూరుస్తున్నాయి. నంద్యాలలోవరి ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలి.

- శ్రీనివాసమూర్తి, న్యాయవాది.

అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి



కర్నూలు జిల్లా కంటే నంద్యాల అన్ని విధాలుగా బాగుంది. జిల్లా కేంద్రం మాత్రం అభివృద్ధికి నోచుకోలేదు. నంద్యాలలో చిన్న చెరువు దగ్గరి నుండి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకోవాలంటే చాలా సమయం పడుతుంది. ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది. జిల్లా కేంద్రంలోని పలు సెంటర్లలో ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి.

- దస్తగిరి పర్ల, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులు.

పట్టణాభివృద్ధి ప్రత్యేక చర్యలు అవసరం



ప్రజాశక్తి అంటేనే ప్రజల పక్షం అని అర్థం. జర్నలిస్టుల ఉద్యమంలో ప్రజాశక్తి, విశాలాంధ్ర ముందున్నాయి. నంద్యాలలో చాలా వనరులు ఉన్నాయి. కర్నూలు జిల్లా కంటే త్వరగా నంద్యాలను అభివృద్ధి చేసుకోవచ్చు. రైతులు ఎక్కువగా ఉన్నారు. మూడు ప్రధాన కాల్వలు ఉన్నాయి. కానీ మనం పూర్తిగా నీటిని వాడుకోలేని స్థితిలో ఉన్నాం. పట్టణాభివృద్ధిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

- కె.శ్యామ్ సుందర్ లాల్, కౌన్సిలర్, సీనియర్ జర్నలిస్ట్.

పరిశ్రమలతోనే జిల్లా అభివృద్ధి



నంద్యాల జిల్లా కాకముందే ఇండస్ట్రియల్‌గా పేరుగాంచింది నంద్యాలలో షుగర్ ఫ్యాక్టరీ, నూలు మిల్లు ఉండేవి. ఎంతోమంది కార్మికులు వాటిలో పని చేసే వారు. షుగర్ ఫ్యాక్టరీ, నూలు మిల్లు మూసి వేయడంతో ఉపాధి కోల్పోయారు. ఖనిజ సంపద, అటవీ ప్రాంతాలు, నీటి సౌకర్యం కలిగి ఉంది. మెడికల్ కాలేజీ తో పాటు న్యాయ కళాశాల, యూనివర్సిటీ వంటివి కూడా జిల్లాలో ఏర్పాటు చేయాలి. మొదటి నుండి రైల్వే సౌకర్యం ఉంది కానీ ప్రధాన పట్టణాలకు వెళ్లడానికి నంద్యాల మీదుగా రైళ్లు నడిచే విధంగా చూడాలి. సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి.

- రంగనాయకులు, సిపిఐ జిల్లా కార్యదర్శి.

కొత్త పరిశ్రమలు రావాలి



గతంలో కాటన్ మిల్లులు ఉండేవి.మూతపడ్డాయి. చాలా మందికి ఉపాధి పోయింది. రోడ్డుపక్కన చిన్ని గుడిసెలు వేసుకొని ఉండేవారిని దూరం పంపారు. వారికి ఇళ్లస్థలాలు, ఇల్లు నిర్మిస్తామని మోసం చేశారు. అన్ని పార్టీలు ఉద్యమాలు చేసినప్పటికీ ఈ ప్రభుత్వం మొండి వైఖరితో మెడికల్ కాలేజీ కట్టడం దుర్మార్గమైన చర్య. ఉపాధికి పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.

- చింతలయ్య , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు.

వ్యవసాయాధారిత పరిశ్రమలు రావాలి



నంద్యాల ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడిన జిల్లా వ్యవసాయాధారిత పరిశ్రమలు ఏర్పాటు చేశాయి. వ్యవసాయ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రానికి మరిన్ని సౌకర్యాలు కల్పించాలి. వ్యవసాయ శాస్త్రవేత్తలను, అధికారులను నియమించాలి. వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించాలి.విద్య, వైద్యానికి ప్రభుత్వ బడ్జెట్ పెంచాలి. యువత ఉపాధికోసం స్కిల్ డెవలప్ , ఐటి సెంటర్ ఏర్పాటు చేయాలి. మహిళలకు, ఎస్‌సి, ఎస్‌టిల రక్షణ కోసం రూపొందించిన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి.

- పి.చంద్రయ్య ప్రజాశక్తి ఎడిషన్‌ఇన్‌ఛార్జి.

సాగునీటి వినియోగంలో రాయలసీమకు అన్యాయం



సాగునీటి ప్రాజెక్టుల నీటిని వినియోగంలో రాయలసీమకు తీరని అన్యాయం జరుగుతుంది. నీటి వాటా సద్వినియోగానికి స్థానికి రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు పోరాటం చేయాలి. ప్రాజెక్ట్‌ల నిర్మాణాల్లో పాలకులు దష్టి పెట్టాలి. . సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేపడితే సాగు నీటి సమస్య ఉండదు.

- రామచంద్ర రెడ్డి, రాయలసీమ సాగునీటి సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షులు.

జిల్లా లో టూరిజం అభివద్ధికి కషి చేయాలి ..



ప్రధాన నగరాల నుండి జిల్లాకు రైలు సౌకర్యం కల్పిస్తే టూరిజం మరింత అభివృద్ధి చెందుతుంది. జిల్లా లో షుగర్ పరిశ్రమ, నూలు మిల్లు, చిన్న చిన్న ఆయిల్ మిల్లులు మూత పడటంతో ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి. కొత్త పరిశ్రమ లు ఏర్పాటు చేయాలి. ఉన్న సిమెంట్ పరిశ్రమాల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు స్థానికులకు కల్పించాలి.

- కె. మహమ్మద్ గౌస్ , పట్టణ కార్యదర్శి సిఐటియు.

వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలి.



నంద్యాల వ్యవసాయదారిత ప్రాంతంగా అభివద్ధి చెందడానికి కారణం బ్రిటిష్ వారు నిర్మించిన కేసీ కెనాల్ కాల్వ నంద్యాలకు ఒక వరంగా భావించవచ్చు. జిల్లాకు ఎస్‌ఆర్‌బిసి తెలుగు గంగ వంటి జల వనరులు ఉన్నాయి. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పించాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలి.

- మాదాల శ్రీనివాస్ సాహితీ స్రవంతి.

నిర్మాణాల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- ప్రాధాన్యత భవనాలను పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న ప్రాధాన్యత భవనాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ పంచాయతీ రాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. కొంతమంది ఇంజనీరింగ్ అధికారులు మొక్కుబడి రీతిలో విధులు నిర్వహించడం వల్లే ప్రగతి కుంటు పడుతోందని, ఇదే రీతిలో కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రాధాన్యత భవనాల ప్రగతిపై పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రారంభించిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంజినీర్‌కు తక్కువ స్థాయిలో బిల్డింగులు ఉన్నప్పటికీ పురోగతి చూపడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. ప్రగతి చూపిన ఇంజనీరింగ్ అధికారులకు గ్రేడింగ్ ఇవ్వడంతో పాటు నిర్లక్ష్యం వహించి ప్రగతి చూపించని అధికారుల వార్షిక రహస్య నివేదికలో రిమార్కులు పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. నిర్మాణాలు చేపట్టేందుకు మెటీరియల్ కొరత ఉందని, లేబర్ రావడం లేదని కారణాలు చెప్పి తప్పించుకోవడం సరికాదన్నారు. పురోగతి చూపని అధికారులను సరెండర్ చేసేందుకు కూడా వెనుకాడమన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ సచివాలయాలు 415 గాను 166, ఆర్‌బికెలు 394కు గాను 127, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు 272కి గాను 114 భవనాలు పూర్తి చేశారని తెలిపారు. మిగిలిన దశలో ఉన్న నిర్మా ణాలను సెప్టెంబర్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాధాన్యత భవనాలకు సంబంధించి నిధుల కొరత లేదన్నారు. ఏ జిల్లాలో లేని విధంగా నంద్యాల జిల్లాలో డిఎంఎఫ్ నిధుల నుండి రూ. 2 కోట్లు అదనంగా మంజూరు చేశా మన్నారు. భవనాల నాణ్యతలో ఎక్కడా రాజీ పడరాదన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే ఉన్నత స్థాయి దృష్టికి తీసుకు రావాలన్నారు. సమావేశంలో జిల్లా పంచాయతీ రాజ్ ఎస్ఇ రామ్మోహన్, ఈఈ రామకృష్ణ, డిఈలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంచాలి

- గంజాయి నేరాల్లో పట్టుబడే వారిపై పిడి యాక్ట్ : కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పోలీసులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెరిగేలా ఉత్తమ సేవలు అందించాలని కర్నూల్ రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ అన్నారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణంలోని పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్‌లను ఆయన తనిఖీ చేశారు. ఆళ్లగడ్డ టౌన్ పోలీస్ స్టేషన్ వద్దకు ఆయన రాగానే జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, ఆళ్లగడ్డ డిఎస్పీ బి.వెంకట రామయ్య, టౌన్ సిఐ ఎం.రమేష్ బాబు, సిరివెళ్ల సిఐ చంద్రబాబు నాయుడు, ఎస్సై వెంకట్ రెడ్డి, సబ్ డివిజన్ ఎస్సైలు, సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు రికార్డులను, స్టేషన్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పని తీరును డిఐజి పరిశీలించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారుల పట్ల మర్యాదగా నడుచుకోవాలని ఆదేశించారు. నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిస్థితిలు, అసాంఘిక కార్యకలాపాలు, నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీ జరుగుతుందన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి ఉంచాలని, దర్యాప్తులో ఉన్న కేసులలో వృత్తి నైపుణ్యత, శాస్త్రీయ పద్ధతులలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులను అరెస్ట్ చేయాలన్నారు. ప్లాన్ ఆఫ్ యాక్షన్, క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్టేషన్‌లో ప్రతి ఒక్క రిజిస్టర్‌ను సక్రమంగా నిర్వహించాలన్నారు. సైబర్ క్రైమ్, దిశ యాప్ రిజిస్ట్రేషన్, డయల్ 112, 100 నంబర్లు, వాటి ఉపయోగం గురించి విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వార్డు మహిళ కార్యదర్శులతో మాట్లాడి వారికి కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు.

గంజాయి నేరాల్లో పట్టుబడే వారిపై పిడి యాక్ట్ : కర్నూలు రేంజ్ పరిధిలో గంజాయి సాగు, రవాణా, అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కర్నూల్ రేంజ్ డిఐజి తెలిపారు. పట్టణ స్టేషన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గంజాయి నేరాలలో పట్టుబడితే నేరస్తులకు 6 నెలల పాటు జైల్లో ఉంచేలా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రిపీటెడ్‌గా నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్‌ను నమోదు చేసి రౌడీ షీట్లను కూడా ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ఇటీవల మహానంది మండల వార్త విలేఖరి మధుపై జరిగిన దాడి గురించి విలేకరులు ప్రశ్నించగా ఈ విషయంపై బాధ్యులపై కేసు నమోదు అయిందని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మహిళా పోలీసులతో మాట్లాడుతున్న కర్నూల్ రేంజ్ డిఐజి

ప్రభుత్వ కంటి వైద్యురాలిపై ఫిర్యాదు

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి కంటి వైద్యురాలిపై స్థానిక 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో బాధిత వృద్ధురాలు ఆవుల లక్ష్మమ్మ బుధవారం ఫిర్యాదు చేశారు. వివరాలు.. ఈ నెల 12న రుద్రవరం గ్రామానికి చెందిన వృద్ధురాలు ఆవుల లక్ష్మమ్మ కుడి కంటి శుక్లం చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. అదే రోజు ఆమెకు చికిత్స చేశారు. కానీ ఆ సమయంలో కంటి వైద్యురాలికి బదులు ఇంకో వైద్యురాలు చికిత్స చేయడంతో సమస్య ఎక్కువయింది. వృద్ధురాలికి మరుసటి రోజు నంద్యాలలో ఉన్న ఉదయనంద ఆసుపత్రికి చీటి రాసి పంపారు. అక్కడ చూపించుకున్న బాధిత మహిళ ఉదయనంద వైద్యులు కంటి చూపు పూర్తిగా కోల్పోయినట్లు చెప్పడంతో వృద్ధురాలు కన్నీంటి పర్యంతమయింది. ఎపి డెమొక్రటిక్ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్, రాయలసీమ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పూల వెంకట్‌లు బాధితురాలితో కలిసి ప్రభుత్వ కంటి వైద్యురాలిని సంప్రదించగా సరైన సమాధానం చెప్పకుండా దుర్భాషలాడుతూ వెళ్లిపోయారు. వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జ్ సూపరిడెంట్ మహబూబ్ బాషకు కంటి వైద్యురాలిపై ఫిర్యాదు చేశారు. అలాగే బాధిత మహిళ తనకు న్యాయం చేయాలని కోరుతూ 2వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

సేవా రంగ పరిశ్రమలకు ప్రోత్సాహం అందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో ఉపాధి అవకాశాలు సృష్టించే సేవా రంగ పరిశ్రమలకు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ పరిశ్రమల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 40 సేవారంగ యూనిట్ల పరిశ్రమలకు 4.80 కోట్ల రూపాయలు సబ్సిడీ మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పెండింగులో వున్న మూడు యూనిట్లకు సంబంధించి సంబంధిత అధికారుల నుండి నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. తిరస్కరణకు గురైన 31 యూనిట్లకు సంబంధించి సంబంధీకులను కార్యాలయానికి పిలిపించి బ్యాంకింగ్ ప్రాసెస్‌పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల జిల్లా మేనేజర్‌ను ఆదేశించారు. వివిధ బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న 69 దరఖాస్తుల మంజూరుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎల్డీఎం రవీంద్రను ఆదేశించారు. బనగానపల్లి మండలం పెట్నకోట సమీపంలో ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ వరకు అప్రోచ్ రోడ్ నిర్మాణానికి తగు భూములను గుర్తించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షులు రాజమహేంద్రనాథ్ మాట్లాడుతూ పిఎంఇజిపి స్టాండ్ అప్ ఇండియా, వైఎస్ఆర్ జగన్ అన్న బడుగు వికాసం, పథకాల అమలులో బ్యాంకులో విరివిగా రుణాలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల జిల్లా మేనేజర్ శ్రీనివాస యాదవ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ రామలింగారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో మహిళలకు రక్షణ కరువు : టిడిపి

ప్రజాశక్తి - బేతంచెర్ల

రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో మహిళలకు పూర్తిగా రక్షణ కరువైందని తెలుగుదేశం పార్టీ మహిళా సమైక్య నాయకురాలు నీతమ్మ, నలిని పేర్కొన్నారు. బుధవారం టిడిపి మహిళా సమైక్య ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర అంబేద్కర్ విగ్రహానికి మహిళలు పూలమాలలు వేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మహిళలపై జరుగుతున్న దాడులలో ఎపి ప్రథమ స్థానంలో ఉందన్నారు. మహిళలకు రక్షణ కల్పిస్తామని తీసుకొచ్చిన దిశ చట్టం ఏ దశకు వెళ్లిందో చెప్పాలన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని, లేనిపక్షంలో సిఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాధవి, ఆశీర్వాదమ్మ, లక్ష్మీ గారి లక్ష్మీదేవి, రంగ లచ్చుమ్మ, సరస్వతి, మహాలక్ష్మి, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు. **గడివేముల :** వైసిపి ప్రభుత్వంలో మహిళలపై జరిగే దాడులను అరికట్టాలని టిడిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుభద్రమ్మ పేర్కొన్నారు. మండలంలోని పేసరవాయి గ్రామం, సంఘం కొట్టాలలో టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల కోసం ప్రకటించిన మహాశక్తిగా మహిళ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మండల నాయకులు దేశం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తే మహిళలు అన్ని రంగాలలో ముందుంటారని తెలిపారు. గడివేముల సర్పంచి రవణమ్మ. తెలుగు మహిళ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒడ్డు లక్ష్మీదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మాండ్ర పుట్టిన రోజు వేడుకలు

ప్రజాశక్తి - నందికొట్కూరు

టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి పుట్టినరోజు వేడుకలను స్థానిక టిడిపి కార్యాలయంలో నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నందికొట్కూరు అసెంబ్లీ ఇంచార్జ్ జయసూర్య మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి హయాంలో మాండ్ర శివానందరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి తప్ప నేడు ఏమీ జరగలేదన్నారు. వైసిపి నేతలు అవినీతి అక్రమాలకు తప్ప అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారనివిమర్శించారు. అనంతరం దేవళ్ల మురళి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి నరకాసురపాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సైకో పాలను పోయి సైకిల్ పాలన రావాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఐటీడీపీ అధ్యక్షులు మూర్తుజావలి, మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షకీల్ అహ్మద్, పల్లె రఘురాం రెడ్డి, ఖాతా రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** పాములపాడు మండల తెలుగు యువత అధ్యక్షుడు మధు కృష్ణ ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంటు ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఐటీడీపీ మండల అధ్యక్షుడు లింగస్ గౌడ్, మైనార్టీ నాయకులు ఉస్మాన్ భాష, ఎన్.వెంకటేశ్వర్లు, మహేశ్వరరావు, మధు, హబీబుల్లా, మాభాష, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ తినిపిస్తున్న దృశ్యం



బురదమయంగా మారిన దారిని పరిశీలిస్తున్న నాయకులు

సిసి రోడ్లు నిర్మించాలి : ఆవాజ్

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు పట్టణంలోని సాయిబాబాపేట కాలనీలో సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించాలని ఆవాజ్ కమిటీ పట్టణ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సాయిబాబా పేట కాలనీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలనీ 2007లో ఏర్పడిందని, వంద కుటుంబాలు నివసిస్తున్నాయని, నాటి నుండి నేటి వరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. సిసి రోడ్లు, మురుగు కాలువలు లేకపోవడంతో ఎక్కడి నీళ్లు అక్కడే ఉండిపోవడం వల్ల తీవ్ర అపరిశుభ్రతతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. వెంటనే సిసి రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ ఉపాధ్యక్షులు రఫీ, సహాయ కార్యదర్శి మారుతి నగర్ రఫీ, ప్రజలు మాభాష తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర ధరలు తగ్గించాలి : సిపిఐ

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్ : నిత్యవసర సరుకుల ధరలు, టమోటా పచ్చిమిర్చి, ఇతర కూరగాయలు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఐ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధరలను తగ్గించాలాని సిపిఐ-మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ నుండి శ్రీనివాస సెంటర్ నుండి కూరగాయల దండలతో, కూరగాయలు బిక్షాటన చేస్తూ వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. ఈ నిరసనకు సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్‌లు మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

23న అంజుమన్ స్కాలర్షిప్‌లు పంపిణీ

ప్రజాశక్తి - నంద్యాల : ప్రతి సంవత్సరంలాగే ఈ విద్యా వార్షిక సంవత్సరానికి పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి దరఖాస్తు చేసుకున్న నంద్యాల విద్యార్థులకు అంజమన్ షాదీఖానాలో ఈ నెల 23న స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్నట్లు అంజుమన్ సంస్థ అధ్యక్షులు నశ్యం అబ్దుల్ ఖుద్దూస్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికీ రూ.3 వేల చొప్పున 230 మందికి నగదు చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - మహానంది : విద్యుత్ వినియోగదారులు వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఎడతెరిపిలేని వర్షాల కారణంగా విద్యుత్ పరికరాలను, కరెంటు స్తంభాలను తడి చేతితో తాకొద్దని, రైతులు పొలాల దగ్గర మోటార్‌లను ఉపయోగించేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. ఉరుములు, పిడుగులు సంభవించినప్పుడు విద్యుత్ లైన్స్ కింద ఉండరాదని, కనుచూపు మేర ఎక్కడైనా విద్యుత్ తీగలు తెగిపడితే వెంటనే ఏరియా కరెంటు ఆఫీసుకి, లైన్‌మెన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

నిత్యవసర సరుకులు అందజేత

ప్రజాశక్తి - డోన్ : వాసవి అన్నపూర్ణ పథకంలో భాగంగా బుధవారం నిత్యవసర సరుకులను కొత్తూరు నారాయణ సతీమణికి అందజేసినట్లు డోన్ ఆవోపా సెక్రెటరీ జొన్నలగడ్డ శ్రీనివాసులుశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోన్ పట్టణంలోని ఇందిరానగర్ కు చెందిన ఈశ్వరయ్య, పద్మావతిల కుమారుడు గోపికృష్ణ సహకారంతో నిత్యవసర సరుకులు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆవోపా కార్యవర్గ సభ్యులు కొప్పరపు కృష్ణమూర్తి, డోన్ కార్యవర్గ సభ్యులు ముద్దయ్య శెట్టి తదితరులు పాల్గొన్నారు.

నరసింహులును పరామర్శించిన బిసి.రాజారెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె : మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి కారు డ్రైవర్ ఆర్‌వి రమణ తండ్రి నరసింహులును పట్టణ మాజీ సర్పంచి బీసీ రాజారెడ్డి బుధవారం పరామర్శించారు. వారం రోజుల నుండి అనారోగ్యంతో నంద్యాల పట్టణంలోని ఉదయానంద హాస్పిటల్‌లో చికిత్స చేయించుకొని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న నరసింహులును ఆయన పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

ఇష్టపడి చదివితే విజయం సొంతం

ప్రజాశక్తి - బనగానపల్లె : విద్యార్థులు ఇష్టపడి చదివితే విజయం సాధించవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలతాదేవి తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య విభాగంలో ఫేర్వెల్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి దేశ భవిష్యత్తును, సంస్కృతిని కాపాడాలన్నారు. వాణిజ్య విభాగ అధ్యాపకుడు డాక్టర్ కె.రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తల్లి దండ్రులకు, కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.

ఆత్మకూరు ఆర్‌టిసి బస్టాండ్ బురదమయం

- ఆవరణలో నాట్లు వేసి టిడిపి నిరసన

ప్రజాశక్తి - ఆత్మకూర్ : ఆత్మకూరు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణం బురదమయంగా మారిందని టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జట్టి వేణుగోపాల్, అబ్దుల్లాపురం భాష, మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం ఉదయం బురదమయంగా ఉన్న ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు వరి నాట్లు వేసి నిరసన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఆత్మకూరు బస్టాండ్‌లో సిసి ప్లాట్‌ఫారం లేకపోవడం దారుణమన్నారు. ఈ విషయాన్ని పలుసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెచ్చి సిసి ప్లాట్‌ఫారం వేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే ఉర్దూ హైస్కూల్‌కు విద్యార్థుల అనుకూలంగా బస్సులు నడపాలని డిఎంకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రామ్మూర్తి, సుబ్బరాజు, చిన్న, శ్రీధర్ రెడ్డి, నాగుర్ ఖాన్, నాగేశ్వరరావు, ఫక్రుద్దీన్ తదితరుల పాల్గొన్నారు.

సుగాలి ఆదిలక్ష్మి బాయి కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్ : ఇటీవల విషజ్వరంతో మృతి చెందిన కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయురాలు సుగాలి ఆదిలక్ష్మి బాయి(30) కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జవహర్ నాయక్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడారు. గాజులపల్లె గ్రామానికి చెందిన నాగమ్మబాయి, సూర్య నాయక్ దంపతుల కుమార్తె విభిన్న ప్రతిభావంతురాలైన సుగాలి ఆదిలక్ష్మి బాయి నెరవాడ మినీ గురుకులంలో గత 12 సంవత్సరాల నుంచి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయురాలుగా పని చేసేవారని, గత వారంలో విష జ్వరంతో కోలుకోలేక మరణించారని చెప్పారు. ఆమెపై ఆధారపడి వృద్ధాప్య తల్లిదండ్రులు జీవనం కొనసాగిస్తున్నారని, ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. **నంద్యాల రూరల్ :** సుగాలి ఆదిలక్ష్మి బాయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ బాల నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.



గోడౌన్‌లో ఉన్న ఎరువులను పరిశీలిస్తున్న ఏడి

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు : ఏడి

ప్రజాశక్తి - కొత్తపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న విత్తన, మందుల దుకాణదారులు నకిలీ విత్తనాలు, మందులు అమ్మితే చర్యలు తప్పవని ఆత్మకూరు ఏడి ఆంజనేయ హెచ్చరించారు. బుధవారం మండలంలో ఉన్న ఎర్రమఠం, శివపురం రైతు భరోసా కేంద్రాలను కొత్తపల్లి వ్యవసాయ అధికారి మహేష్ ఆధ్వర్యంలో ఆయన తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రంలో రిజిస్టర్‌లను తనిఖీ చేసి తగు సూచనలు ఇచ్చారు. ఎర్రమఠం గ్రామ రైతులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులందరూ నకిలీ పట్ల మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. కౌలు రైతులు కౌలు కార్డు తప్పనిసరిగా కోవాలన్నారు.. ఖరీఫ్ సీజన్లో పంటలు వేసిన రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్‌బికె ఎంపిఇఒ గౌరమ్మ, శివపురం ఆర్‌బికె సహాయకులు మౌనిక, రైతులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - పగిడ్యాల : పగిడ్యాల గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి తెలిపారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పారిశుధ్య పనులతో పాటు గ్రామంలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులు, జిఎల్‌ఆర్‌ఎస్ ట్యాంకులను శుభ్రం చేస్తున్నట్లు చెప్పారు. ట్యాంకులకు నూతన కుళ్ళయి లను అమర్చి మరమ్మతులు చేశామన్నారు. ట్యాంక్ చుట్టూ శుభ్రం చేయించి నీరు కలుషితం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉండగలరని అన్నారు. ఇంటి ముందు మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులకు సూచించారు. చెత్తా చెదారాన్ని ఉదయం పూట పంచాయతీ చెత్త బండిలో వేయాలని సూచించారు.

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - నంద్యాల రూరల్ : నంద్యాల మండలం పుసులూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఘనంగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవసాయానికి ఇచ్చినంత ప్రాధాన్యత దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వలేదన్నది అతిశయోక్తి కాదన్నారు. అనంతరం గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్ పథకం ద్వారా నీటిని నిల్వ చేసేందుకు సంప్‌ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి వెంకటరమణ , వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, పీపీ మధుసూధన్రెడ్డి, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాన్నిప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా



స్విమ్మింగ్ పూల్ నిర్మాణం పూర్తి చేయాలి : చైర్మన్

ప్రజాశక్తి - డోన్

స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ పేర్కొన్నారు. రెండు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్విమ్మింగ్ పూల్‌ను ఆగస్టు ఆఖరికి అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ సాధిక్‌కు మున్సిపల్ ఏఈలు సురేష్, హితేష్‌లకు సూచించారు. పిల్లలకు వేరుగా స్విమ్మింగ్ పూల్, టాయిలెట్స్, గార్డెన్, కూర్చోడానికి అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పెద్దలకు 45 మీటర్స్ లెంత్‌లో స్విమ్మింగ్ పూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇది జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో మాత్రమే ఉండే స్విమ్మింగ్ పూల్‌ను డోన్‌కు తీసుకొస్తున్న ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. యువతీ యువకుల చిరకాల వాంఛ స్విమ్మింగ్ పూల్‌ను పూర్తి చేసి త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, డీఈ రసూల్, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్‌లు మల్లికార్జునరెడ్డి, సుంకన్న పాల్గొన్నారు.



స్విమ్మింగ్ పూల్ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్

టిడిపి నాయకులు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నివాసంలో అవుకు మండలం వేములపాడు గ్రామానికి చెందిన 13 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో బుధవారం చేరారు. వైసిపిలో చేరిన కె.మదన గోపాల్, తెలుగు గోవర్ధన్ ,తెలుగు సుబ్బరాయుడు, తెలుగు వెంకటసుబ్బయ్య, నర్సిపల్లి సంటేన్న, తెలుగు వెంకటేశ్వర్లు, తెలుగు శ్రీనివాసులు, తెలుగు బాల హుసేని, నాగమద్దిలేటి, తెలుగు వర్ధన్ ,తెలుగు పెద్ద వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ తెలుగు బాలనాగన్న, తెలుగు సుబ్రహ్మణ్యంలకు ఎమ్మెల్యే వైసిపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి అందుతున్నాయని తెలిపారు. వాటికి ఆకర్షితులై టిడిపి నుంచి వైసీపీలో చేరినట్లు చెప్పారు. పార్టీలో చేరుతున్న వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తానన్నారు. వచ్చే 2024 ఎన్నికల్లో 175 ఎమ్మెల్యే స్థానాలను గెలిపించి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వేములపాడు గ్రామ మాజీ సర్పంచు చిందుకూరి సురేష్ కుమార్, చిందుకూరి సుబ్రహ్మణ్యం, వైసిపి నాయకులు చిందుకూరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో వైసిపిలో చేరుతున్న టిడిపి నాయకులు

వైఎస్ఆర్ జలకళ రైతులకు వరం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

సన్న చిన్న కారు రైతులకు వైఎస్ఆర్ జలకళ పథకం వరం లాంటిదని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలోని పొదుపు భవనంలో జలకళ కింద బనగానపల్లె మండలంలోని పసుపల, క్రిష్ణగిరి, అవుకు మండలం రామవరం గ్రామాలకు చెందిన 32 మంది రైతులకు మోటర్లు, పంపుసెట్లు, పైపులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం జెండా ఊపి మోటర్లు, పంపుసెట్లు, పైపుల ఆటోలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డోన్ ఏపీడి శ్రీవిద్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. బనగానపల్లె నియోజకవర్గంలో జలకళ కింద వేసినన్ని బోర్లు రాష్ట్రంలో ఎక్కడా వేయలేదన్నారు. నియోజకవర్గంలో 588 మంది రైతులు జలకళ బోర్ల కింద దరఖాస్తులు చేసుకుంటే 440 బోర్లను వేసినట్లు చెప్పారు. వీరిలో అవుకు, బనగానపల్లె మండలాలలో 32 మంది రైతులకు మోటర్లు, పంపుసెట్లు వచ్చినట్లు తెలిపారు. మరో 82 మంది రావాల్సి ఉందన్నారు. టిడిపి పాలనలో రైతులు సొంతంగా బోర్లు వేసుకొని విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకుంటే నాలుగైదు సంవత్సరాలు పట్టేదని, వైసిపి పాలనలో దరఖాస్తు చేసుకున్న నెలలోపే మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని 2024లో మళ్ళీ సిఎంగా చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో షేక్ ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, ఎంపీపీ మానసవీణ, పసుపల సర్పంచ్ మూల మోహన్ బాబు గౌడ్, ఏపీవో హరికృష్ణ, వైసిపి నాయకులు చెర్లో కొత్తూరు ఒంటెద్దు చిన్నపరెడ్డి, చిన్న రాజుపాలెం పాపన్న, ఈశ్వర్ నాయక్, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, ఎన్‌ఆర్‌ఇజిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



రైతులకు మోటర్ పంపుసెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

కెడిసిసి పాలకవర్గ పదవీకాలం పొడిగింపు

ప్రజాశక్తి - ప్యాపిలి : కెడిసిసి పాలకవర్గ సభ్యునిగా మరో ఆరు నెలలు తనను పొడిగించినట్లు సీమ సుధాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పాలకవర్గ సభ్యునిగా ఈ నెల 17తో ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ చిరంజీవి చౌదరి జీవో జారీ చేశారు. 2024 జనవరి 17 వరకు పదవి కాలంలో కొనసాగనున్నట్లు తెలిపారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి రైతులకు సేవలందిస్తానన్నారు.

అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి - ఆత్మకూర్ : ఆత్మకూర్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు పరిధిలో ఆత్మకూర్, బండి ఆత్మకూర్, వెలుగోడు, మహానంది మండలాలలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ఇన్చార్జి సిడిపిఒ సూర్యకుమారి తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని 10వ వార్డులో ఉన్న అంగన్వాడీ సెంటర్-2లో ఒసికి, వెలుగోడు మండలం అబ్దుల్లాపురం గ్రామంలోని ఒకటో సెంటర్‌లో బిసి-డికి రిజర్వేషన్ చేసినట్లు తెలిపారు. బండి ఆత్మకూరు మండలం ఏ కోడూరు అంగన్వాడీ సెంటర్-2లో ఆయా పోస్టుకు బీసీ-బీకి, బోధనం అంగన్వాడీ కేంద్రంలో బీసీ-బీకి, మహానంది మండలం గాజులపల్లె 2వ సెంటర్‌లో ఎస్సికి, సీతారామపురం సెంటర్-2లో బీసీ-సీకి రిజర్ అన్నారు. వయసు 21 నుండి 35 సంవత్సరాలలోపు ఉండాలని. పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. దరఖాస్తుదారులు ఈనెల 22వ తేదీ సాయంత్రంలోపు ఆత్మకూర్ ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. **ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్, హెల్పర్ పోస్టులకు అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ తేజేశ్వరి తెలిపారు. ఆమె మాట్లాడుతూ సిరివెళ్ల మండలం రాజానగరం, గుంప్రమానుదిన్నె కేంద్రాలలో రెండు అంగన్వాడీ వర్కర్ పోస్టులు, మరో 5 గ్రామాలలో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల 22లోపు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు ప్రాజెక్టు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం హేయమైన చర్య అని ప్రజాసంఘాలు, ప్రింటు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పేర్కొన్నారు. మహానంది రిపోర్టర్ మధుపై జరిగిన దాడిని ఖండిస్తూ బుధవారం శ్రీశైలం ప్రాజెక్టులో అంబేద్కర్ సెంటర్ వద్ద ప్లకార్డులు, నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఐఎఫ్‌టియు అధ్యక్షుడు వై.ఆశీర్వాదం, మండల కార్యదర్శి మల్లికార్జున, సిపిఎం మండల నాయకులు నాగసైదయ్య, సిపిఐ సీనియర్ నాయకులు నాగేంద్రం, ఆటోమొబైల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ. బెనహర్, ఎమ్మార్పీఎస్ నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మెస్ ఛార్జీలు పెంచాలి : ఎఐటియుసి

ప్రజాశక్తి - నంద్యాల అర్బన్

రాష్ట్రంలో జగనన్న గోరుముద్ద పథకం కింద విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని ఎఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.శివ బాలకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఎఐటియుసి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో పథకం నిర్వహణ కార్మికులకు పెనుభారంగా మారిందని అన్నారు. తక్షణమే మెస్ చార్జీలు, కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మి గురమ్మ, ఎఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి

- టిడిపి డోన్ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-డోన్

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని టిడిపి డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం డోన్ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆర్‌టిఎస్ అండ్ ఓటర్ వెరిఫికేషన్‌పై క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జులకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, మండల అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ప్రతి ఒక్కరు కష్ట పడుతూ డోన్ నియోజకవర్గం టిడిపి ఆదేశించిన అన్ని కార్యక్రమాలలో మొదటి స్థానంలో ఉన్నామని, సోషల్ మీడియాలో, ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను కీలకంగా తీసుకొని బాధ్యతగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, యువ నాయకులు ధర్మవరం గౌతం రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ కమలాపురం రమేష్, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు, మాజీ సర్పంచ్ ఎద్దుపెంట ఈశ్వరయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, యూనిట్, బూత్ ఇంచార్జులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న డోన్ డిపో మేనేజర్

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - డోన్

ఆర్‌టిసి సిబ్బందిని ప్రభుత్వంలోకి విలీనం చేయడంతో డోన్ డిపో ఆవరణలోని గ్యారేజ్‌లో సిఎం జగన్ చిత్రపటానికి ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.శశిభూషణ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆర్‌టిసి సిబ్బందిని ప్రభుత్వంలోకి విలీనం చేయడం, పిఆర్‌సిని అమలు చేయడం, హైయర్ పెన్షన్‌ను వర్తింపజేయడం, విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచడం వంటి వాటిని అమలు చేయడం ద్వారా సంస్థ సిబ్బందికి ఎంతో మేలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

పెరట్లో ఆకుకూరల పెంపకంతో ఆదాయం

ప్రజాశక్తి - పగిడ్యాల : ఇంటి ఆవరణంలోని పెరట్లో కూరగాయలు, ఆకుకూరలు పెంచుకోవడం వల్ల అదనపు ఆదాయం వస్తుందని సిసి ఉమా అన్నారు. బుధవారం మండలంలోని నెహ్రూ నగర్ గ్రామంలో రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో పొదుపు మహిళలతో కలిసి వారి ఇండ్ల పెరట్లో వివిధ రకాల కూరగాయల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పెరట్లో కూరగాయల మొక్కలు నాటుకోవడం వల్ల అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందని సూచించారు. ఇంట్లోకి అవసరమైన కూరగాయలు కూడా ఉపయోగపడతాయన్నారు. కృష్ణమ్మ, వెంకటేశ్వరమ్మ నివాసాలలో కూరగాయల మొక్కలు నాటామన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మురళీమోహన్, నారాయణమ్మ, లోకేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి

ప్రజాశక్తి - రుద్రవరం

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమని ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆర్ నాగులవరం సచివాలయం ఆవరణలో ఎంపీడీవో మధుసూదనరెడ్డి, తహశీల్దార్ రవీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజలకు అవసరమైన 11రకాల దవీకరణ పత్రాలను సిబ్బంది గుర్తించి ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. అనంతరం ధ్రువపత్రాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఆయా శాఖల అధికారులు జారీ చేసిన పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, వైసిపి నాయకులు మోహన్ రెడ్డి, వీరశేఖర్ రెడ్డి, అధికారులు పంచాయతీరాజ్ ఏఈ వెంకటరాముడు, ఉపాధి ఏపీవో ప్రతాప్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రమోద్, ఏవో శ్రీకృష్ణ, వెలుగు ఏపిఎం కల్పలత, వెటర్నరీ డాక్టర్ నాగ ప్రసన్న, వెలుగు సీసీలు పుల్లయ్య, చంద్రపాల్, వీఆర్వోలు పుల్లయ్య, హుస్సేన్, నరసింహులు, కార్యదర్శి ఓబులేసు, హరిబాబు, సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **నందికొట్కూర్ టౌన్ :** మున్సిపాలిటీ పరిధిలోని 10వ సచివాలయంలో కమిషనర్ పి.కిషోర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ జెసిఎస్ కన్వీనర్ అబూబక్కర్, కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ గఫార్, కౌన్సిలర్‌లు షేక్ నాయబ్ , రాధిక , యం.కరీష్మాలు 11 రకాల సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఆర్ఐ శ్యామలాదేవి, ఎలక్షన్ డిటి కిషోర్, వార్డు ఇంచార్జ్ శాలిభాష, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్‌లు పాల్గొన్నారు.



రుద్రవరం : ధ్రువపత్రాలు అందజేస్తున్న వైసిపి నాయకులు, అధికారులు

బండి ఆత్మకూరు ఎస్ఐగా మల్లికార్జున బాధ్యతలు

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్ : బండి ఆత్మకూరు ఎస్ఐగా మల్లికార్జున బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



సంతజుటూరులో ఎస్ఐ పల్లెనిద్ర : మండలంలోని సంత జుటూరు గ్రామంలో బుధవారం రాత్రి బండి ఆత్మకూరు ఎస్ఐ మల్లికార్జున పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్ఐ మాట్లాడారు. గ్రామంలో ప్రజలు ప్రశాంతంగా జీవించాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. వాహనదారులు హెల్మెట్ కచ్చితంగా వాడాలని సూచించారు. ఏవైనా సమస్యలు వివాదాలు ఉంటే పోలీసులను సంప్రదించాలన్నారు. పోలీసులకు సమాచారం ఇస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. అనంతరం గ్రామ పెద్దలు, వైసిపి నాయకులు, సహకార సంఘం ఉపాధ్యక్షులు కొంగీస శివశంకర్, నాయకులు భూమా రఘునాథరెడ్డి, డి.మౌలాలి, సర్పంచి ఎలగల రామచంద్రుడు సచివాలయంలో ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిశారు.



సంత జుటూరు గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న ఎస్ఐ మల్లికార్జున

నిరాధార ఆరోపణలు మానుకోవాలి : వైసిపి

ప్రజాశక్తి - చాగలమర్రి

ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి, గంగుల కుటుంబంపై మాజీ మంత్రి భూమా అఖిలప్రియ నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోవాలని వైసిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, మండల అధ్యక్షుడు వీరభద్రుడు అన్నారు. బుధవారం చాగలమర్రిలోని మండల అధ్యక్షులు వీరభద్రుడు గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. టిడిపి ప్రభుత్వ హయాంలో మంత్రి హోదాలో ఉండి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారో ప్రజల ముందు వివరించాలన్నారు. గంగుల కుటుంబం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని తాము ప్రజల ముందు ఉంచుతామన్నారు. నిరాధారమైన ఆరోపణలు మానుకొని ప్రజా ఆదరణ కోసం పాటుపడాలని సూచించారు. చాగలమర్రి మండలంలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు రూ. 23 కోట్లతో అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. చాగలమర్రిలో జగనన్న పంపిణీ చేసిన లేఔట్లను పరిశీలించి ఆరోపించాలన్నారు. భూకబ్జాలు, పంచాయతీలు, ఇండ్ల వద్దకు వచ్చిన వారి వద్ద నుండి డబ్బులు, పత్రాలు ఎవరు లాక్కున్నది ప్రజలకు తెలుసన్నారు. జన్మభూమి పేరుతో దోచుకోవడం దాచుకోవడం తప్ప ఏమైనా చేశారా..? మీ కుటుంబం చేసిన అభివృద్ధి, గంగుల కుటుంబ హయాంలో చేసిన అభివృద్ధిని బేరిజు చేసుకొని మాట్లాడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సేవాలాల్ గణేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ, మండల కో ఆప్షన్ సభ్యులు జిగ్గి గారి ఇబ్రహీం, సర్పంచ్ గోవిందయ్య, మాజీ సర్పంచ్ పెదరాముడు, సింగల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులు, గేట్ల బాబు రంగయ్య, భాష, మండల ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు



బీరువాను పగలగొట్టి నగదు, బంగారు ఆభరణాలుఎత్తుకెళ్లిన దొంగలు

మంచాలకట్టలో ఐదు ఇండ్లల్లో చోరీ

ప్రజాశక్తి - గడివేముల : మండలంలోని మంచాలకట్ట గ్రామంలో రత్నమయ్య, నారాయణ, జంబులయ్య, దాసు, రామదాసులకు చెందిన ఇండ్లల్లో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. మొత్తం ఐదు ఇండ్లకు చెందిన యాజమానులు పలు రకాల పనులపై ఇతర గ్రామాలకు వెళ్లారు. ఇళ్ళలో ఎవరు లేరని గమనించి దొంగలు బీరువాలను పగలగొట్టి రూ. 5 లక్షల నగదు, 15 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.

మత్స్యకారులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - పాణ్యం : చేపల వేటపైనే ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో వారి జీవితాలకు భరోసా కల్పించి ఆదుకోవాలని బెస్త సాధికార కమిటీ అధ్యక్షుడు ఇప్ప సుధాకర్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నదుల్లో, ప్రాజెక్టుల్లో చేపల వేటకు వెళ్లి ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. చేపలు పునరుత్పత్తి దశలో ఉండటంతో మత్స్యశాఖ చేపల వేటను ప్రతి ఏటా రెండు నెలల పాటు నిషేధిస్తుందని, దీంతో ఉపాధి కోల్పోతున్నారని చెప్పారు. రెండు నెలల పాటు ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు.

వర్షాధార పంటలు వేసుకోండి : తహశీల్దార్

ప్రజాశక్తి - మహానంది : మహానంది మండలంలోని రైతులు వర్షాధార మెట్ట పంటలు వేసుకోవాలని తహశీల్దార్ జనార్ధ శెట్టి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలోనే కాక జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా వర్షా బావ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. వరి పంట వేయడం వల్ల సరియైన సమయంలో నీరు అందక పంటలు ఎండిపోయే అవకాశం ఉందన్నారు. దీనివల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కెసి కెనాల్ ద్వారా నంద్యాల సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు కేవలం తాగునీటి అవసరాల కోసం మాత్రమే నీటిని విడుదల చేస్తున్నామని, దీనిని రైతులు వ్యవసాయ అవసరాల కోసం దుర్వినియోగపరచవద్దని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైతులు సహకరించాలని కోరారు .

21న మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - రుద్రవరం : ఈ నెల 21న రుద్రవరం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మధుసూదన రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ ఉదయం 11 గంటలకు ఎంపీపీ మబ్బు బాలస్వామి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి జడ్పిటిసి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, ఆయా శాఖల అధికారులు వారి వారి ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు చర్యలు

ప్రజాశక్తి - మిడుతూరు : మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును వెంటనే నివారించేందుకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఏరువాక కేంద్రం ప్రిన్సిపల్ సైంటిస్ట్ (సస్యరక్షణ) డాక్టర్ ఏ.రామకృష్ణారావు రైతులకు సూచించారు. బుధవారం మండలంలోని మాసపేట, దేవనూరు, కడుమూరు, పీరుసాహెబ్ పేట, చింతలపల్లి గ్రామాల్లో రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటను ఆయన పరిశీలించారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఆశించి నష్టం కలగజేస్తున్నట్లు గమనించారు. ఆయన మాట్లాడుతూ కత్తెర పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు ఎకరానికి 10 చొప్పున అమర్చాలని, విత్తినప్పటి నుండి 25 రోజుల వరకు ఐదు శాతం వేప గింజల కషాయాన్ని పిచికారి చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు పురుగు నివారణకు సలహాలు, సూచనలు ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పీరు నాయక్, ఆర్‌బికె విఏఎస్ హుసేన్ భాష, దేవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

25న మినీ జాబ్ మేళా


ప్రజాశక్తి - బేతంచెర్ల : బేతంచెర్ల శేషారెడ్డి హైస్కూల్‌లో ఈ నెల 25న యువతీ యువకులకు మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి పీవీ ప్రతాపరెడ్డి బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ వైఎస్‌కే ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, బజాజ్ లిమిటెడ్, డిక్సన్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలలో ఐటిఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్, డిగ్రీ, బిటెక్, పీజీ, ఎంబీఏ పూర్తి చేసిన యువతీ యువకులు అర్హులన్నారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు వారి వారి విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్టులతో హాజరు కావాలన్నారు. వయస్సు 18 నుండి 30 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9450224291 సుబ్బన్న, 9542643747 గోపీనాథ్‌లను సంప్రదించాలన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండలంలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో పిట్టర్‌గా పని చేస్తున్న రుషి (36) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్ రెడ్డి బుధవారం తెలిపారు. రుషికి భార్య పుష్పతో మనస్పర్థల కారణంగా దాదాపు 3 నెలల క్రితం వైజాగ్‌కి ట్రాన్స్ఫర్ చేయించుకొని వెళ్ళాడు. భార్యభర్తల మధ్య ఉన్న మనస్పర్థల కారణంగా మనస్థాపంతో రుషి అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ క్వాటర్స్‌లో మంగళవారం సాయంత్రం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నాటు సారా అమ్మితే చర్యలు : సెబ్ సిఐ

ప్రజాశక్తి - కొత్తపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో నాటు సారా అమ్మితే చర్యలు తప్పవని ఆత్మకూరు సెబ్ సీఐ నాయుడు, కొత్తపల్లి ఎస్సై హుస్సేన్ భాష హెచ్చరించారు. బుధవారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పాలెం చెరువు చెంచు గూడెం సమీపంలో నల్లమల అడవిలో నాటుసారా బట్టీలపై ఉమ్మడి దాడులు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటు సారా తయారీకి సిద్ధంగా ఉన్న 600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు. గ్రామానికి చెందిన బోయ హుస్సేనయ్య, బోయ లింగస్వామిలను గుర్తించి అదుపులోకి తీసుకున్నామన్నారు.



నాటుసారా డ్రమ్ములు పగల గొడుతున్న దృశ్యం